# ది బెస్ట్ కపుల్

కె. సూర్యకళా రెడ్డి

ఆ లేడీస్ క్లబ్ వార్షికోత్సవానికి మెంబర్స్ అందరూ హడావిడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు.

"మేడ్ ఫర్ ఈచ్ అదర్"

ఇది ఒక ప్రత్యేకమయిన పోటీ. పొందికగా అందముగా వుండే దంపతులకి 'బెస్ట కపుల్' బహుమతి.

మిస్టర్ అండ్ మిసెస్ చార్లే.

మిస్టర్ అండ్ మిసెస్ బాషా ఈ రెండు జంటలు ఆ రోజు ప్రోగ్రామ్‌కి న్యాయ నిర్ణేతలు.

క్లబ్ ఆవరణంలోకి ప్రవేశించే ప్రతివ్యక్తి కంటికి కన్పించేందుకు వీలుగా వున్న ప్రత్యేకమయిన గదిలో కూర్చొని న్యాయనిర్ణేతలు అందరిని గమనిస్తూన్నారు.

ఆకుపచ్చ మారుతి కారునుండి పసుపు పచ్చ మెరుపు మెరిసింది.

మెడలో చైను. చేతులకి గాజులు. చెవులకి పెద్దవైన జూకాలు, నాజూకయిన సన్నని నడుముపైన కనీ కన్పించని నాజూకయిన శారీ చైన్.

ముదురు సిమెంటు రంగు సూటు. నల్లని షూస్. మంచి భారీ విగ్రహం.

అతనూ ఆమె భార్యభర్తలు.

ఒకరి నొకరు తీసి పోవడం లేదు.

న్యాయ నిర్ణేతలు చూపులు మరల్చకుండానే చేతులకి పని కల్పించి మార్కులు వేసికొన్నారు.

'రాజీ — రాజీవ్'

దంపతులు ప్రథమ బహుమతి నందుకొన్నప్పుడు ప్రేక్షకుల మధ్య నుండి ఉష పరిగెత్తి రాజిని ఆలింగనం చేసికొంది.

దాదాపు పది సంవత్సరాల తరువాత కల్సిన చిన్ననాటి నేస్తం ఉషను గుర్తుపట్టేందుకు రాజీకి కొస్త వ్యవధి పట్టినా అపరిమితమయిన ఆనందం కల్గింది. పెద్దల అనుమతి పొంది ఉషను తనింటికి తీసి కెళ్ళింది రాజి.

* * *

"రాజీ! నువ్వు పెట్టి పుట్టావు సుమా? ఎంత అదృష్టవంతురాలివో!"

ఉష మనస్సులో ఈ మాటలు ఎన్నో మార్లు అనుకొంది.

వందన నందన ఎనిమిదేండ్లు ఆరేండ్లు. 'రాజీ—రాజీవ్' దంపతులకి విపరీతమయిన ప్రేమతో అంకురించిన చిన్నారులిద్దరూ చక్కనివారే!

అందమయిన ఆధునిక భవనం.

ఆకుపచ్చ మారుతి కారు.

తెల్లటి మేలు జాతికుక్క. గేటు దగ్గర ఘూర్కా. ఇంట్లో రంగు టి.వి. విడియో. ఎటుచూసినా అన్నీ విదేశీ సరుకులే. ఇంటినెప్పుడూ ఇంటిమేట్ సెంటు వాసన వదలదు.

'అమెరికాలో నీకో అక్క వుండడం— ఆ అక్కకి మీ మీద ప్రేమ వుండడం ఆమె సకల వస్తువులు నీకు పంపడం— రియల్లీ యు ఆర్ వెరీ లక్కీ" ఉష గొంతులో యిసుమంత ఈర్ష్య ధ్వనించింది.

"ఆంటీ! ఎప్పటికీ మా దగ్గరే వుండి పోకూడదూ?" ఎనిమిదేళ్ళ వందన డ్రాయరుతో స్నానానికెళుతూ ఉషతో అంది.

తెల్లటి అందయిమన ముఖానికి కోటేరులాంటి ముక్కు. వందనని ఆప్యాయంగా తడుముతూ "ఇదేమిటే?" అన్నది ఉష ఆశ్చర్యంగా

సరిగ్గా పాపరొమ్ముల క్రింద అంగుళం.. అంగుళం తేడాతో పుట్టుమచ్చలు. భగవంతుడు పాప ఎదను మతి మరుపులో రెండుమార్లు స్థానం తప్పి సృష్టించి యదార్థం తెలిసికొని చెరిపేసిన ఆనమాల్లా గోచరిస్తూన్నాయ్. కుడివైపున ఎడమ వైపున రొమ్ముల క్రింద భాగాన రెండు పుట్టుమచ్చలల్లే కొట్టవచ్చినట్లు నల్లగా కన్పిస్తున్నాయి.

సుతారంగా నవ్వింది రాజి.

గేటు కిర్రుమన్న చప్పుడు.

మారుతికారులో నుండి రాజీవ్, రాజి అమ్మ, రాజి అక్క, స్వరూప కొడుకు అమిత్ దిగారు.

మల్లెల పొట్లం భార్య కందించాడు రాజీవ్.

రాత్రి పది గంటలప్పుడు ఉషతో కబుర్లు చెబుతూ అమిత్ జుబ్బా పక్కకి తొలగించి మరొక వింత చూపింది రాజి.

వందనకున్నట్లే అమిత్ ఎదపై కూడా పుట్టుమచ్చలు. నాలుగు మచ్చలైనందున మామూలు పుట్టుమచ్చలల్లేగాక ప్రత్యేకంగా వున్నాయ్.

'వాటే వండర్!!!' ఉష

'అక్కకి నాకంటే మూడేండ్ల ముందు వివాహమయినా పిల్లలు కలగలేదు. నా పెళ్ళయ్యి వందన నా కడుపు న పడ్డప్పుడు అక్కకి కడుపు పండింది. అక్కకి బాబు. నాకు పాప. ఇద్దరికి అలాంటి పుట్టుమచ్చలే. ఇద్దరి పు ట్టిన రోజులు ఒక్క నెల్లోనే.

అక్క నా పెళ్ళికి ఇండియా వచ్చింది. అమెరికా వెళ్ళిన తర్వాత మొట్టమొదటి సారిగా వచ్చింది. ఆయన్ని నన్ను హనీమూన్ ట్రిప్పుకి అమెరికా తీసికెళ్ళింది. పరాయి యిల్లని కూడా తలచక ఆయన నన్ను ఒక్క క్షణం కూడా ఒంటరిగా వదిలేవారు కాదు. చూసేందుకలా వుంటారు కాని తగని రసిక మహారాజు సుమా"

ముఖం కందిపోయింది సిగ్గుతో.

"వేస్తా... గుడ్ నైట్" కదిలింది రాజి.

పాము కుబుసం లాంటి తెల్లని షిఫాన్ చీరలో అజంతా శిల్పమల్లే వుంది.

ఉష రూము కెదురుగ్గానే రాజి బెడ్రూమ్‌కూడా. మెల్లిగా పాటలు విన్పిస్తూన్నాయ్. అగరొత్తుల వాసనలు! నీలి రంగు బెడ్ లైట్ కాంతులు తలుపు సందుల్లోనుండి బయటకొస్తున్నాయ్.

బొంబాయిలోని భర్త, పిల్లలు గుర్తుకొచ్చి ముద్దుగా తలగడ హత్తుకొని పడుకొంది ఉష.

* * *

ఉషకి ట్రైన్ టైమవుతూంది.

రాజి పండ్లు పిండి వంటలు పేక్ చేయించి 'ఒన్‌మినిట్' అంటూ భర్త గదిలోకి వెళ్ళింది.

తనకూడా రాజీవ్ దగ్గర శలవు తీసికొందామని ఉషకూడా లోనికెళ్ళింది. లోనికెళ్ళిన ఉష వెళ్ళినట్లే బయట కొచ్చేసింది.

"సారీ ఉషా!' అపలైజ్ చెప్పకొంది రాజి.

లోపల ఏం జరిగిందో రాజి బుగ్గమీద గాట్లు, చెదిరిన ముంగురులు చెప్పకనే చెపుతున్నాయి.

మిరపపండు రంగు ఆర్గంజా చీరమీద సరిగా బుటాలు. అదేరంగు రవిక. రిబ్బనుతో బంధించి నిర్ల క్ష్యంగావదిలేసిన జుట్టు. పొందికగా వున్న వక్షోజాలకి పిరుదులకినడుమ అందమయిన నడుము.

ఆడవాళ్ళనే ఆదమరిపించే అద్భుత సౌందర్యం రాజీది!!! ఉష రాజి చేతిని మెల్లిగా నొక్కి వదిలేసింది.

ట్రైన్ పాస్‌కి కదిలే రైల్లోకి ఒక నవలందించింది రాజి. ఎన్నో ఏండ్ల తర్వాత కల్సుకోవడం మూడు రోజులు వాళ్ళింట్లో గడపడంతో ఓ కలలా ఎంతో కమ్మగా వుంది ఉషకి.

అనాలోచితంగా నవల్లో పేజీలు తిప్పుతున్న ఉష ఒడిలో ఓ కలర్ ఫోటో పడింది. ఆశ్చర్యంగా దాన్ని చేతికి

పాము కుబుసం లాంటి తెల్లని షిఫాన్ చీరలో అజంతా శిల్పమల్లే వుంది. ఉష రూము కెదురు గ్గానే రాజి బెడ్రూము కూడా. మెల్లిగా పాటలు విన్పిస్తు న్నాయ్. అగరొత్తుల వాసనలు నీలి రంగు బెడ్ లైట్ కాంతులు.....



తీసికొంది.

బాత్ రూమ్‌లో షవరు క్రింద రాజీని బలవంతంగా రాజీవ్ తడుపుతున్న దృశ్యమది. అతని నడుముకి టవలు తప్ప మరే బట్టల్లేవు.

ఉష పుస్తకాన్ని మరో మారు వెతికింది. అనుకొన్నట్లుగానే ఓ ఉత్తరం పడింది అందులోనుండి.

''ఉషా జీవితం పాదరసం లాంటిది. గుప్పెట్లో గట్టిగా దాచుకోవాలనుకున్నా సున్నితంగా తప్పించుకొని పారిపోతుంది. నీ భర్త త్రాగుబోతని నీ వెంతో బాధ పడ్డావు. త్రాగుడనేది అతనొక్కడికి సంబంధించినది మాత్రమే. అందుకని దానికెక్కువ ప్రాధాన్యతిచ్చి ప్రశాంతంగావున్న జీవితాన్ని కల్లోల పరచకు.

నా భర్తకి నా మీదున్న ప్రేమను, నాకున్న సకలైశ్వర్యాలను నీవు కళ్ళారా చూశావు కదా! నీ కళ్ళు చూసినవే నిజమంటావా? నా మనస్సు మీది చూడని గాయపు తాలూకు మచ్చలు నీవు చూడగల్గేవా? దీనితో పాటు జతచేసిన మా ఫోటో, మా రొమాన్స్ నీకు చూపేందుకు పంపలేదు సుమా!

నా పుతురు వందనకి అక్క కొడుకు అమిత్‌కి ఎదమీద వుండే పుట్టుమచ్చలు నా భర్తకీ వున్నాయి చూశావా ఫోటోలో?




### నిశ్శబ్దం

ఇద్దరు స్నేహితులు దార్లో కల్సుకున్నారు.

"అదేమిటి హఠాత్తుగా రూమ్ మార్చేశావట... ఎందుకు?"

"కాస్తంత నిశ్శబ్దమైన ఏరియా అయితే... ప్రశాంతంగా చదువుకోవచ్చని!!"

"మరి... ఇపుడుంటున్న రూమ్ చుట్టు ప్రక్కలంతా ఫ్యాక్టరీలే కదా!"

"పరవాలేదులే!! ఇంతకుముందున్న ఇంటి పక్కయితే 'మహిళా మండలి' వుంది తెల్సా??"

—జి.నాగరత్న (మలక్‌పేటకాలని)

నందనకీ అమిత్ తండ్రి ఒక్కడే. ఇప్పటి కయినా అర్థమైందా? నా హనీమూన్ ట్రిప్పు పిల్లలు కలగని అక్క జీవితానికి నందన వనమైందని.

అక్కకి, బావకి యిద్దరికి విదేశాల్లో వుద్యోగాలు. వద్దంటే డబ్బు.

అక్కకి నాకు ఒకే వారసుడు.

అక్కకి నా మీద విపరీతమయిన అభిమానం!

ఆయనకి నా మీద అమితమయిన ప్రేమ!! కాని దాని ఫలితం!

ఇది యాదృచ్ఛికమా? అసంకల్పితమా? అనాలోచితమా? మగవాడిలో నేను ఎలాంటి వ్యసన్నానయినా భరించగలను గాని— ప్రతిరాత్రి ఒళ్ళంత కళ్ళు చేసి కాని నా శరీరంలో అణువణువు శోధించే అతని చేతులు మరో ఆడదాని ఒంటి మీదకూడా అలానే తడుముతుంటవన్న చేదు నిజాన్ని మాత్రం నేను భరించలేను. దంపతులిద్దరు ఒకరిలో ఒకరు లీనమై ఆ ఆనందం పరాకాష్ఠ నందుకోవడం అంటే అది కేవలం 'అతను నా వాడు కేవలం నా కొరకే పుట్టాడు' అనే వూహ నమ్మకం మనస్సంతా నిండిపోవడమే.

కలకరిగింది. అల విరిగింది. నా పేరే రాజి.

జీవితంలో కాంప్రమైజ్.

భర్తతో రాజి నేను కనని నా కొడుకుతో రాజి.

ఈ ఉత్తరాన్ని చింపేసి మా ఫొటో తీసి పెట్టుకో బహుమతి నందుకొన్న "మేడ్ ఫర్ ఇచ్ అదర్" బెస్ట్ కపులుగా మేము మీ మదిలో నిలిచిపోతాము. నా మది మారుమూలల్లో పూడ్చబడిన ఈ రహస్యం. నీ మనస్సు కొక్క దానికి చేరవేశా. నీవు దీనికి నీ మనస్సులో సమాధి కట్టెయ్యి.

—రాజి